ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 13.08.2025 సమయం 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో పలు జిల్లాల్లో రాగల 72 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.
2. భారీ వర్షాల వలన జనజీవనానికి ఆటంకం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.
3. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం వివిధ జిల్లాల్లో జరుగుతోంది. సిద్దిపేటలో తిరంగా ర్యాలీలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు.
4. నాగార్జున సాగర్, శ్రీశైలం జలాశయాలకు వరద నీరు వస్తుండటంతో, గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు.

IMD WEATHER

తెలంగాణలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అత్యంత అప్రమత్తత ప్రకటించింది. తెలంగాణలో రాగల 24 గంటల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని కూడా భారత వాతావరణ శాఖ తెలిపింది. భారీ వర్షాలకు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

డెస్క్

పొంగులేటి

భారీ వర్షాల వలన జనజీవనానికి ఆటంకం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరో నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఎమ్.ఎస్.ఎల్

N.Sagar water Release:

ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుండటంతో జూరాల, శ్రీశైలం జలశయాలు నిండుకుండను తలపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు శ్రీశైలం, నాగార్జున సాగర్ గేట్లను ఎత్తి వరదనీటిని విడుదల చేస్తున్నారు. కాగా, రోజు ఉదయం అధికారులు నాగార్జున సాగర్ మొత్తం 24 గేట్లను ఎత్తి వేశారు.

-డెస్క్

RAINS….

Damodara

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ ఉదయం ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.

ఎమ్.ఎస్.ఎల్

Uttam Kumar

భారీ వర్షాల నేపథ్యంలో, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులు, ఆనకట్టలు, కాల్వలతో పాటు చెరువులపై నిఘా పెంచాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఎమ్.ఎస్.ఎల్

హైదరాబాద్ – వర్షం

హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో ఈ ఉదయం నుంచే వర్షం కురుస్తోంది. ఉస్మాన్ సాగర్ లో 17 వందల 84 అడుగుల మేర, హిమయత్ సాగర్ లో 17 వందల 61 అడుగుల మేర నీరు నిల్వ వుంది. హిమయత్ సాగర్ రెండు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు.

డెస్క్

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

Districts Rains:

**రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో** గత 24 గంటల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షపాతం నమోదైంది. భువనగిరిలో 32.8, మన్నేవరి తుర్కపల్లెలో 31.3, యాదగిరిగుట్టలో 31.0 మి.మీ. వర్షం పడింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు రోజుల పాటు అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించారు.

పిటిసి యాదాద్రి

**వికారాబాద్ జిల్లాలో** నాలుగైదు మండలాల్లో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. యాలాల్ , కరన్ కోట్, బొమ్మరాస్ పేట్, తాండూరు మండలాల్లో కాగ్నానది ఉధృతంగా ప్రవహిస్తున్నందు వల్ల ప్రజలు వాగులు,బ్రిడ్జిలు దాటేటప్పుడు జాగ్రత్త వహించాలని అన్నారు. కల్వర్టుల వద్ద ఇప్పటికే భారీ కేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు .

**---సౌండ్ బైట్ నారాయణ రెడ్డి----**

**పిటిసి వికారాబాద్**

**ఆసిఫాబాద్ జిల్లాలో** నిన్న రాత్రి  వర్షం కురుస్తోంది. రెబ్బెన లో 220.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆసిఫాబాద్ జూబ్లీ మార్కెట్, పైకాజి నగర్, సందీప్ నగర్ ప్రాంతాల్లోకి వరద నీరు చేరగా, రెబ్బెన  మండలంలోని ఎన్టీఆర్ నగర్ లో వరద నీరుచేరింది. జిల్లాలోని ప్రాజెక్టుల వద్ద, వరద ప్రాంతాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ వేరువేరు ప్రకటనలో కోరారు.

పిటిసి అసిఫాబాద్

**సంగారెడ్డి జిల్లాలో** గత 24 గంటల్లో జిల్లాలో 37.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది . జహీరాబాద్ డివిజన్లోని రాయపాడు వద్ద వాగు దాటే క్రమంలో ఒక వ్యక్తి కొట్టుకుపోగా అతని మృతదేహం ధర్మపురి సుద్ద వాగు వద్ద లభించింది. ఝరా సంఘం మండలం , పొట్లపల్లి నారింజ వాగు వద్ద రెండు రోజుల క్రితం గల్లంతయిన వ్యక్తి కోసం గాలిస్తున్నప్పటికీ అతని ఆచూకీ ఇంకా లభించలేదు.

పిటిసి సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో 1375 చెరువులు ఉండగా, సగానికి పైగా చెరువులు అలుగు పోస్తున్నాయి. జిల్లాలో లో లెవెల్ బ్రిడ్జిల్ 6 ఉండగా, బ్రిడ్జిల వద్ద అధికారులు పర్యవేక్షణ ఏర్పాటు చేసి, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, రాకపోకలు నిలిపివేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.

పిటిసి సంగారెడ్డి

ఆదిలాబాద్ జిల్లాలో వర్షాల కారణంగా ఉట్నూర్, ఇచ్చోడ, సిరికొండ, బోథ్, సోనాల మండలాలలో పాఠశాలలకు ఈరోజు సెలవు ప్రకటించారు.

మహబూబాబాద్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో ప్రజలను కోరారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

పిటిసి మహబూబాబాద్

వరంగల్ (సౌండ్ బైట్)

వరంగల్, హనుమకొండ జిల్లాలలో వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. జిల్లాలో పరిస్థితిపై మరింత సమాచారాన్ని మా ప్రతినిధి వీణా వాణి అందిస్తున్నారు...

(సౌండ్ బైట్)

పిటిసి వరంగల్

HAR GHAR TIRANGA

రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని అనేక మండల ప్రధాన కార్యాలయాలలో హర్ ఘర్ తిరంగా ప్రచారం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా కొనసాగుతున్న జాతీయ ప్రచారానికి అనుగుణంగా బీజేపీ రాష్ట్ర విభాగం ఈ నెల 15 వరకు వరకు నివాసాలు, ఇతర సంస్థలలో జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రజల్లో జాతీయ భావం పెంపొందించాలనే లక్ష్యంతో పాటు ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ప్రతి పట్టణంలో, ప్రతి మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్టు మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

(సౌండ్ బైట్ : మెదక్ ఎంపీ రఘునందన్ రావు)

పిటిసి సిద్దిపేట

Konda surekha

వరంగల్ జిల్లా అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ సూచించారు. ఎంతటి భారీ వర్షాలు వచ్చినా ప్రాణ నష్టం వాటిల్లకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. వాగులు, వంకలపై వంతెనలపై నుంచి రాకపోకలు లేకుండా చూడాలని మంత్రి సురేఖ సూచించారు.

పిటిసి వరంగల్

Sound Byte Item:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూరియాకు కొరత లేదని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందనవసరం లేదని , రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం చెప్పారు.

సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు., ఆకాశవాణి ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ.....

---( వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం Sound Byte)--

పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా

సర్వాయి పాపన్న

స్ఫూర్తిదాయకమైన పోరాటం తో ప్రజల జీవితంలో లో మార్పుకు నాంది పలికిన బహుజన నాయకుడు సర్వాయి పాపన్న అని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి బైపాస్ రోడ్ లో సర్వాయి పాపన గౌడ్ విగ్రహాన్ని జగిత్యాల ఎం ఎల్ ఏ డా. సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు.

పిటిసి జగిత్యాల